01ATP27F_01ATP27F.qxd 27-01-2025 PM 11:22 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 28 జనవరి 2025 పేజీలు : 04

రూ. 15 కోట్ల జాగా కబ్జాకు యత్నం

- బయటి ప్రాంత వ్యక్తులతో కలిసి దౌర్జన్యం
- ఘటనపై బాలయ్య ఫోన్

నేలను చదును చేస్తున్న దృశ్యం

హిందూపురం జనవరి 27 ప్రభాతవార్త

పట్టణంలోని దండురోడ్డులో రూ. 15 కోట్లు విలువైన రెండు ఎకరాలకు పైగా ఉన్న స్థలాన్ని కబ్జా చేసేందుకు విఫల యత్నం జరిగింది. దశాబ్దాలుగా స్థానిక ముద్ధిరెడ్డిపల్లికి చెందిన పట్టుచీరల వ్యాపారుల స్థలం తమదేనంటూ సోమవారం అనంతపురం నుంచి కొందరు వ్యక్తులు ఇక్కడికి వచ్చారు. తాడిపత్రి, అనంతపురం, ధర్మవరం ప్రాంతాల నుంచి 100 మందికి పైగా మనుషులను వెంటేసుకొని ఇక్కడికి వచ్చి ఆ స్థలం వద్దకు ఎవరూ రాకుండా హల్ చల్ చేశారు. జెసిబిలను పెట్టి స్థలాన్ని చదును చేశారు. విషయం తెలిసి అక్కడికి వెళ్లిన స్థల యజమానులను, వారికి మద్దతుగా వెళ్లిన స్థానికులతో వారు తీవ్ర వాగ్వాదానికి దిగడంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ప్రశాంతమైన హిందూపురంలో ఈ ఉదంతం అలజడి సృష్టించింది. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ముదిరెడ్డిపల్లి లోని బాధితులతో ఫోన్లో మాట్లాడారు. తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిసింది. మరోవైపు స్థాని కడీఎస్పీ మహేష్ ఈ ఘటనపై వెంటనే స్పందించారు. ఎలాంటి ఘర్షణలు చోటుచేసుకుండా ఉండేందుకు స్టేషన్ కు రావాలని పిలిపించి ఇరు వర్గాల వారితో చర్చించారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి మంగళవారం ఆ స్థలానికి వెళ్లి సర్వే చేసి నిజ నిజాలు తేల్చాలని సూచించారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని అతిపెద్ద పట్టణమైన హిందూపురంలో భూముల ధరలకు రెక్కలు రావడంతో బయటి ప్రాంతాల వారి కన్ను పడింది. కొంతకాలంగా భూ కబ్జాలు, భూ వివాదాలు పెరగడంతో ఈ ప్రాంతవాసులు బెంబేలెత్తుతున్నారు.

హాస్టల్లో విద్యార్థులను వార్డెన్లు

సొంత పిల్లల్లా చూసుకోవాలి

- సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లు, ఇతర సిబ్బందికి ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక - చెన్నేకొత్తపల్లి బీసీ వసతి గృహంలో సంఘటనపై తీవ్ర ఆగ్రహం

బీసీ హాస్టల్ లో, వండిన అన్నాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, హాస్టల్, విద్యార్థులతో సమస్యలు, అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

చెన్నేకొత్తపల్లి, జనవరి, 27 ప్రభాతవార్త

హాస్టల్లోని విద్యార్థులు వార్డెన్లు తమ సొంత పిల్లల్లా చూసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులను పస్తులు ఉంచి ఇబ్బందులకు గురి చేస్తే.. మీరు కూడా పస్తులు ఉంటారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని బీసీ వసతి గృహంలో గణతంత్ర దినోత్సవం రోజున విద్యార్థులు ఆకలితో అలమటించిన విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు సోమవారం, ప్రత్యక్షంగా ఆకస్మిక తనిఖీ చేసి సంఘటనపై తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా,సోమవారం సాయంత్రం,ఎమ్మెల్యే, బీసి బాలుర, ఎస్సీ బాలికల వసతిగృహాల్ని పరిశీలించారు. మొత్తం వసతి గృహంలో ఉన్న సౌకర్యాలను, విద్యార్థులుండే ప్రతి గదిని పరిశీలించారు. టాయిలెట్స్, వంటశాలను కూడా చూశారు. అనంతరం విద్యార్థులనడిగి అన్ని అంశాలను తెలుసుకున్నారు. అలాగే స్థానికులతో కూడా సమావేశమై పలు అంశాలు, అడిగి, తెలుసు కున్నారు. బీసీ వసతి గృహం వార్డెన్ నారాయణస్వామి హాస్టల్ కి సరిగా రాడని.. పిల్లలకు వచ్చే బడ్జెట్ ను సరిగా ఖర్చు చేయడం లేదన్న ఫిర్యాదులు చేశారు. త్రాగునీరు గొళ్లపల్లి నుంచి వస్తాయని.. స్నానానికి బాత్ రూమ్స్ సమస్య ఉందన్నారు. అలాగే టాయిలెట్స్ లేక నిచ్చెన వేసుకొని కాంపౌండ్ బయటకు వెళ్తామని విద్యార్థులు ఎమ్మెల్యేకు తెలియజేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ బీసీ వసతి గృహంలో ఆదివారం జరిగిన సంఘటన చాలా బాధాకరమన్నారు. వార్డెన్ పిల్లల్ని ఆకలితో ఉండేలా చేయడం సరైంది కాదన్నారు. ఇంత నిర్లక్ష్యం వహించిన వార్డెన్ పై సస్పెన్షన్ వేటు వేసినట్టు వివరించారు. ఒక విద్యార్థికి ఒక నెలకు 14వందలు ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. వార్డెన్ సరుకులు కొనుగోలు చేసి మెను ప్రకారం టిఫిన్, భోజనం చేయించాలన్నారు. వార్డెన్ లేనప్పుడు మరొక వార్డెన్ ఇన్ ఛార్జి గా ఉండాలన్నారు .. లేదా పిల్లలకు ఎలాంటి సమస్య రాకుండా వంట వారితో సమన్వయం చేసుకోవాలన్నారు. అలా కాకుండా నారాయణ స్వామి నిర్లక్ష్యం వహించారన్నారు. వసతి గృహంలో భవనం కూడా దెబ్బతిందని చాలా చోట్ల మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం సుమారుగా 40 లక్షల రూపాయలు ఖర్చవుతుందని దీనిపై ఇప్పటికే బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు విజ్ఞప్తి చేశామని... మరోసారి దీనిపై మాట్లాడి నిధులు వచ్చేలా చూస్తామన్నారు. జిల్లా కలెక్టర్ తాత్కాలిక మరమ్మతులకు 10లక్షల వరకు మంజూరు చేస్తామని తెలిపారని,అన్నారు విద్యార్థులకు ఇబ్బందిగా ఉన్న టాయిలెట్స్, ఫ్యాన్ల మరమ్మతులను వెంటనే చేయిస్తామన్నారు. తొందరలో ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఎస్సీ బాలికల వసతి గృహాన్ని పరిశీలించి వసతి గృహంలో లైట్లు సరిగా పని చేయలేదని చూసి వెంటనే లైట్ల సమస్య పరిష్కారానికి కొత్త లైట్స్ తెప్పించాలని స్థానిక మండల కన్వీనర్ కు సూచించారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తోందని.. ఖర్చు విషయంలో వెనుకాడటం లేదన్నారు. తాజాగా చెన్నేకొత్తపల్లి ఎస్సీ బాలికల వసతి గృహం మరమ్మతులకు 33.80లక్షలు, ఎస్సీ బాలుర వసతి గృహానికి 32.40లక్షలు మంజూరు చేసినట్టు వివరించారు. వీటితో భవనాల మరమ్మతులు చేపడతామన్నారు. త్వరలో బీసీ వసతి గృహానికి నిధులు వస్తాయన్నారు. ప్రభుత్వం అందించాల్సినవన్నీ ఇస్తున్నా.. వార్డెన్, ఇతర సిబ్బంది నిర్లక్ష్యం సరికాదన్నారు. ఇక నుంచి ఇలాంటివి పునరావృతమైతే చర్యలు తీవ్రంగా ఉంటాయని పరిటాల సునీత హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి కలెక్టరేట్, జనవరి 27 (ప్రభాతవార్త)

వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పిజిఆర్ఎస్) ద్వారా అందిన అర్జీలకు అర్థవంతమైన పరిష్కారం చూపుతూ అర్జీదారుని సంతృప్త స్థాయి పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం పుట్టపర్తి కలెక్టరేట్ లోని ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదిక సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం " నిర్వహించారు. వివిధ ప్రాంతాల ప్రజల నుండి 196 వినతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో సువర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని జిల్లా నలుమూలల నుండి ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి జిల్లా కేంద్రానికి వస్తుంటారని, వారి పట్ల తగినంత శ్రద్ధ చూపి వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ లో అందిన అర్జీల పరిష్కారతీరును సిఎంఓ కార్యాలయ స్థాయినుంచి జిల్లాస్థాయి వరకు పరిశీలిస్తామ న్నారు. అధికారులు అర్జీల పరిష్కారంలో ఎటువంటి లోపం లేకుండా క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. సీఎం ఇచ్చిన హామీలు ఆయా శాఖల పరిధిలో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని శాఖల హెచ్ ఓడి లు బాధ్యతగా పనిచేసి జిల్లా అభివృద్ధి పథంలో పయనించడానికి కృషి చేయాలని ఆదేశించారు. మీ మీ శాఖలపై మంచి పట్టు కలిగి ఉండాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీల ఫిర్యాదులను శుక్రవారంలోపు పరిష్కరించాలన్నారు. ఫిబ్రవరి ఒకటిన ఉదయం నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మండల ప్రత్యేక అధికారులు ఆధ్వర్యంలో అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఈ

ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ చేతన్, అధికారులు

కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, పట్టు పరిశ్రమ శాఖ జేడీ పద్మావతి, ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, హౌసింగ్ పీడీ వెంకటరమణారెడ్డి, ల్యాండ్ సర్వే ఏడీ విజయశాంతి భాయ్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, జిల్లా క్రీడల శాఖ అధికారి ఉదయ్ కుమార్, జెడ్ ఎమ్ సహాని సోని, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఫిరోజ్ బేగం, ఐసిడిఎస్ పీడీ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద ఎస్ సి పి ఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్ అండ్ బి ఎస్ సి ఈ సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటికి వై.వి.మల్లారెడ్డికి 50 ఏళ్లు



- వయస్సు కాదండోయ్ ఎన్జీవోల్లో పని చేసింది
- కరువు నేల అభివృద్ధికి మల్లారెడ్డి ఎంతో కృషి - నేడు ప్రత్యేక సమావేశం

అనంతపురం, జనవరి 27, ప్రభాతవార్త బ్యూరో

వరుస కరువులు, వెనుకు బాటుతనం తో ఇక్కట్ల గురవుతున్న అనంతపురం జిల్లాలో స్వచ్ఛంద సంస్థలో కీలకంగా పనిచేస్తూ వై.వి. మల్లా రెడ్డి ఎంతో కృషి చేస్తూ ఒకవైపు అధికారులు మరొకవైపు ప్రజా ప్రతినిధులు సత్సంబంధాలు కొనసాగిస్తూ జిల్లా అభివృద్ధికి పాటుపడుతున్నారు.. వివిధ స్వచ్ఛంద సంస్థలతో మమేకమై పనిచేస్తూ తరచూ ఫీల్డ్ విజిట్ చేస్తూ ప్రజల్లో చైతన్యవంతం కల్పించేందుకు , ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లేందుకు వై వి మల్లారెడ్డి ఎన్నో ఏళ్లుగా తగిన కృషి చేస్తూ వస్తున్నారు. ఎన్నో ఏళ్ళు గా ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్.డి.టి)లో ఎకాలజీ డైరెక్టర్గా పనిచేశారు.ఆర్. డి .టి నుంచి బయటికి వచ్చి గత కొన్నేలుగా ఆర్.ఎఫ్. ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ గా వైవి మల్లారెడ్డి ఉంటూ తనదైన శైలిలో ముందుకెళ్తున్నారు.. ఆయన ఎన్జీవోల్లో పనిచేసి 50 ఏళ్ల పూర్తయిన సందర్భంగా సోమవారం సాయంత్రం అనంతపురం లో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి అనంతపురం జిల్లా గుర్తొచ్చేది. కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు వచ్చి పంటలు ఊర్లు మునిగిపోయి భారీ నష్టం జరిగితే ఇక్కడ ఓ మాత్రం వర్షం వచ్చేది. పకృతి వైపరీత్యాలతోడు పాలకుల నిర్లక్ష్యం వల్ల అనాదిగా అనంత పురం జిల్లాలో వెనుక బాడుతనం కొట్టి వచ్చినట్లు కనిపించేది. వరుస కరువులతో రైతులు, రైతు కూలీలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. గతంలో కరువు పరిస్థితులు ఉన్నప్పుడు ప్రముఖ స్వచ్ఛంద సంస్థ సంస్థ ఆర్డిటి ఎకాలజీ డైరెక్టర్గా ఉన్న వైవి మల్లారెడ్డి స్పందించిన సంఘటనలు అభినందనీయం. 1992 93 ప్రాంతంలో అనుకుంటా దివంగత దేశ ప్రధాని గా పనిచేసిన పీవీ నరసింహారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా ఉన్నారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు తీవ్రతరమయ్యాయి. వలసలు కూడా ఎక్కువయ్యాయి. ఎఫ్ సి ఐ గోడౌన్లలో బియ్యం నిల్వలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోలేదు అని సుప్రీంకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వాములు చేసి

మిగతా 4లో...

అర్జీల పరిష్కారం వేగవంతంగా జరగాలి

- ఈ నెల 31వతేదీన నిర్వహించే అనంత హార్టికల్చర్ కాంక్లేవ్‌ను విజయవంతం చేయండి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజల వద్దకు వెళ్లి అర్జీ స్వీకరిస్తున్న కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, జనవరి 27 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, డిప్యూటి కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, శిరీష, జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించి వారి సమస్యలను సావధానంగా వినడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజల నుండి 520 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్‌లో పిటిషనర్లను క్లుప్తంగా వ్రాయాలని, ఈ ప్రక్రియను మరింత సులభతరం చేయాలని వేగంగా పిటిషన్లు వ్రాసే ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పిజిఆర్ఎస్‌లో వచ్చిన సమస్యలను ఎలాంటి ఆలస్యం కాకుండా ఎప్పటికప్పుడు నాణ్యత కలిగిన పరిష్కారం చేయాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం మరింత వేగవంతమవ్వాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు బాగా నిర్వహించడం పట్ల, శకటాలు, స్టాళ్లను ఏర్పాటు చేయడంలో బాగా పనిచేసిన జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ప్రశంసించి అభినందించారు. ఈ వేడుకల్లో కొన్ని లోపదోశాలు కనిపించాయని భవిష్యత్తులో ఎలాంటి కార్యక్రమాన్ని అయినా నిర్వహించే సామర్థ్యం అధికారులకు వుండాలన్నారు. రాబోయే రోజుల్లో బాగా పనిచేస్తున్న క్షేత్రస్థాయి స్థాయిలో వున్న అధికారులను కూడా అభినందిస్తామన్నారు.

31వ తేదీన అనంత హార్టికల్చర్ కాంప్లేవ్ :

ఈ నెల 31వతేదీన అనంత హార్టికల్చర్ కాంప్లేవ్‌ను నిర్వహించడం జరుగుతోందని హార్టికల్చర్ డిడి, ఏపిఎంఐపి పిడిలు అనంత హార్టికల్చర్ కాంప్లేవ్ నిర్వహణ కోసం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఇందుకు సంబంధించి బ్రోచర్లను తయారు చేయాలన్నారు. హార్టికల్చర్ కాంప్లేవ్‌లో ఉత్పత్తి దారులు, కొనుగోలుదారులు, ఎగుమతిదారులు, ప్రొగ్రెసివ్ ఫార్మర్స్, ఎపిఒలు, యూనివర్సిటీల నుండి శాస్త్రవేత్తలు, అనుబంధ విభాగాల నిష్ణాతులు, తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి కార్పోరేట్ అగ్రికల్చర్ అండ్ కో ఆపరేటీవ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని ఉద్యానశాఖ డైరెక్టర్ పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ ఆర్.రామచంద్రరెడ్డి, పశుసంవర్థకశాఖ జెడి వెంకట స్వామి, డ్వామా పిడి సలీమ్‌బాష, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, డిటిసి వీర్రాజు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమశాఖ అధికారి పి.తిమ్మప్ప, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, ఆర్టీసి ఆర్‌ఎం సుమంత్ ఆర్.ఆదోని, డిపిఒ నాగరాజునాయుడు, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్‌రవికుమార్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, సర్వే ఏడి రూప్లనాయక్, ఎల్‌డిఎం నర్సింగరావు, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ ఏడి సత్యనారాయణచౌదరి, పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఎపిఆర్ఒ గురుస్వామిశెట్టి, డిఇఒ ప్రసాద్‌బాబు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సపల్ మాణిక్యరావు. పిజిఆర్ఎస్ తహశీల్దార్ వాణిశ్రీ, కలెక్టరేట్ ఏఒ అలెగ్జాండర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు యోగేశ్వరిదేవి, వసంతబాబు, రియాజుద్దీన్, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ఇద్దరు రైతులు ఆత్మహత్యాయత్నం

పెట్రోల్ పోసుకునే ప్రయత్నంలో పోలీసులు అడ్డుకొన్న దృశ్యం

భార్యతో కలిసి పురుగుల మందు తెచ్చుకున్న పెద్దన్న

పుట్టపర్తి టౌన్ జనవరి 27 ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కారం కోసం ఏకంగా ఇద్దరు రైతులు కలెక్టరేట్ వద్ద ఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి చేసిన ప్రయత్నం పోలీసులు విఫలం చేశారు.

సోమవారం ఒకరు ముదిగుబ్బ మండలం ముక్తాపురం గ్రామానికి చెందిన రైతు బ్యాల్లా పెద్దన్న తన భార్యతోపాటు పురుగుల మందు తెచ్చుకున్నారు. పోలీసులు బ్యాగును తనిఖీ చేయగా పురుగుల మందు బయటపడింది. అలాగే పరికి మండలం గురువనహళ్లి గ్రామానికి చెందిన సోమశేఖర్ అను రైతు బ్యాగులో పెట్రోల్ తెచ్చుకున్నాడు. కలెక్టరేట్ బయటే పెట్రోల్ పోసుకోవడానికి ప్రయత్నించాడు. సకాలంలో పోలీసులు అప్రమత్తమై ఆత్మహత్య ప్రయత్నాన్ని విరమింపజేశారు. రైతుల ఆత్మహత్య ప్రయత్నాలను విరమింప చేసి జాయింట్ కలెక్టర్ దగ్గరకు తీసుకెళ్లారు. భూ తగాదాల వల్ల ఈ పనికి పూనుకున్నట్లు ఆ రైతులు జెసికి వివరించారు. మొదట పేర్కొన్న ముదిగుబ్బ మండలానికి చెందిన రైతు బ్యాల్లా పెద్దన్నకు తమ్ముడు పుల్లప్ప మధ్య భూ తగాదాలు ఏర్పడగా, ఆ కేసు ధర్మవరం ఆర్డీవో దగ్గర ఉంది. దీనిపై ఇటీవలనే ఆర్డిఓ తగిన ఉత్తర్వులు ఇచ్చినట్లు తేలింది. అన్నదమ్ముల సమస్యలు పరిష్కరిస్తామని ఆ రైతుకు హామీ ఇచ్చి పంపారు. పరిగి మండలానికి చెందిన రైతు సోమశేఖర్ తనకు చెందిన భూమిని తమ గ్రామ ఆర్డిఓ ధనుంజయ తన తమ్మునికి పట్టా ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నాడని జాయింట్ కలెక్టర్కు వివరించారు. దీంతో పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆ ఇరువురు రైతులు శాంతించారు.

మా పిల్లోడిని చంపాలనే ఆలోచన మాకెందుకు వస్తాది

- నిజాలు నిగ్గు తేల్చండి - పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు అర్థరహితం
- వ్యక్తిగత ఇబ్బందులతో బలవన్మరణానికి పాల్పడితే...దీన్ని రాజకీయం ఎందుకు చేస్తున్నారు.
- బాధ్యతారహితమైన ఆరోపణలు చేసిన పరిటాల శ్రీరామ్‌పై చర్యలు తీసుకోవాలి.
- మండిపడ్డ రాప్తాడు మాజీ ఎమ్మెల్యే వైసిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి.

అనంతపురం రూరల్, జనవరి 27 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం సోములదొడ్డి సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న తిమ్మిరెడ్డి మహేశ్వరరెడ్డి మా గ్రామానికి చెందినవాడు. మాకూ దూరపు బంధువు కూడా. తండ్రి మలిరెడ్డి 30 ఏళ్లుగా మా చిన్నాన్న, తన సోదరుడికి ముఖ్య అనుచరుడిగా ఉన్నాడు. ఆయనకు పెళ్లి చేసింది కూడా మా తండ్రే. మాగ్రామంలో ఉన్న యువత చెడుమార్గంలో తిరగకూడదనే ఉద్దేశంతో, నేరం, చట్టం అంటే తెలీకుండా వ్యవహరిస్తుండడంతో మా సోదరుడు సర్దిచెప్పే ప్రయత్నం చేశాడు. వాడు వ్యక్తిగత ఇబ్బందులతో బలవన్మరణానికి పాల్పడితే...దీన్ని రాజకీయం ఎందుకు చేస్తున్నార్ర అని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే వైసిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. సోమవారం అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహేశ్వరరెడ్డి తప్పుడు స్నేహాలతో తప్పుడు మార్గాల్లో వెళ్తున్నాడని తెలిసి పలుమార్లు తండ్రి మలిరెడ్డిని మా కుటుంబ సభ్యులు హెచ్చరించారు. "వాడు నామాట వినడం లేదు మామ్మా అంటూ పలుసందర్భాల్లో మలిరెడ్డి చెప్పాడని ఆత్మహత్య చేసుకున్న మహేశ్వరరెడ్డి స్నేహితులు, గర్ల్‌ఫ్రెండ్స్‌ను విచారిస్తే వాళ్ల తండ్రి మలిరెడ్డి మాకు చాలా దగ్గరగా ఉండేవాడు. పరిటాల సునీత కాన్వాయ్‌పై చెప్పులేసిన కేసులో మొదటి ముద్దాయి. పరిటాల శ్రీరామ్ వాహనాలపై రాళ్లదాడి చేసిన కేసులో ప్రధాన ముద్దాయి. ఎన్నికలకు ముందు రెన్నెళ్ల వరకు నావద్దకు వచ్చారు. పాలచెర్ల గ్రామానికి చెందిన బంగారు మురళి అనే యువకుడు ముందురోజు రాత్రి సోములదొడ్డి సమీపంలోని రైల్వేట్రాక్ వద్ద మహేశ్వరరెడ్డిని బైకులో వదిలిపెట్టాడు. తన ఫ్రెండ్స్ వస్తున్నారు డిన్నరు ఉందని చెప్పి డ్రాప్‌చేయించుకున్నాడు. మళ్లీ వచ్చి నన్ను పికప్ చేసుకోమని చెప్పి వెళ్లిపోయాడు. ఆ తర్వాత మురళీతో పాటు ఇంకొందరు స్నేహితులకు వాట్సాఫ్, ఫేస్‌బుక్‌లో చాటింగ్ చేశాడు. తాను ఆత్మహత్య చేసుకుంటానని

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

చెప్పినా,ఏదో తాగిమాట్లాడుతున్నాడనుకుని సీరియస్‌గా తీసుకోలేదు. ఉదయం వచ్చి చూసే సరికి అనర్థం జరిగిపోయింది. లవ్ ఫెయిల్యూర్‌కు సంబంధించిన కోటేషన్లు, జీవితం ముగిసిపోయింది ఇక చాలిస్తున్నాననే అర్థం వచ్చేలా మెసేజ్‌లు, స్టేటస్‌లు పెట్టాడు. ఎన్నికలు ముగిసిన రెన్నెళ్ల తర్వాత అనంతపురం ఒన్‌టౌన్ పీఎస్‌లో తనపై కేసు నమోదుచేశారంటూ మహేశ్వరరెడ్డి తన సోదరుడితో చెప్పాడు. వ్యక్తిగత సమస్యలు ఉన్నాయి. లవ్ ఫెల్యూర్ అయింది. ఇవికాకుండా ఇంకా కొన్ని సమస్యలుండేవి. తన సోదరుడికి చెప్పుకుని సాయం కూడా అడిగాడు. తొందరపాటు నిర్ణయం తీసుకుని ఇలా చేసుకున్నాడని తామంతా బాధపడుతున్నాం. పరిటాల శ్రీరామ్ వద్దకు వెళ్లి వచ్చేవాడు. అప్పులు ఎక్కువగా ఉండడంతో ఆర్థికసాయం చేస్తానని, లవ్‌ఫెయిల్యూర్ సమస్యను పరిటాల శ్రీరామ్ పరిష్కరిస్తానని హామీ ఇచ్చింటే వెళ్లినట్లు అక్కడక్కడా చెప్పుకున్నాడు. ఆ సమయంలోనూ మాకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టాడు. తర్వాత కూడా మావద్దకు వచ్చి సాయం పొందాడు. మా పిల్లోడు కదా? అని పట్టించుకోలేదని తోపుదుర్తి సోదరులపై దుష్ప్రచారం చేయకపోతే పరిటాల కుటుంబానికి రాజక

02ATP27_02ATP27.qxd 27-01-2025 PM 10:27 Page 1

ప్రమాదాల నివారణపై ఎస్సై అవగాహన

గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి

డి.హీరేహాళ్, జనవరి 27 ప్రభాతవార్త:

తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు నివారించి జీవితాలు బుగ్గిపాటు కాకుండా కాపాడుకోవడం తమ చేతుల్లోనే ఉందని ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం రాత్రి డి.హీరేహాళ్ మండలంలోని సోమలాపురం గ్రామంలో ఆయన తన సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలతో గ్రామసభ నిర్వహించి ఇళ్లకు స్మార్ట్ లాకులు చేసుకోవాలని, రోడ్డు ప్రమాదాలు, సైబర్‌క్రైమ్, నేరాల నివారణ, సీసీ కెమరాలు ఏర్పాటు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించి పలు జాగ్రత్తలను తెలిపారు. యువత రాత్రి సమయాల్లో మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురి కావద్దని మీ పై ఆధారపడ్డ కుటుంబ సభ్యులను అనాధలుగా మార్చవద్దని, కుటుంబాలను వేదనలకు గురి చేయొద్దని ఎస్సై యువతకు సూచనలు చేశారు. తల్లిదండ్రులఉు తమ పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తమ పిల్లలు ఏం చేస్తున్నారు, ఎక్కడికి వెళ్తున్నారు అన్న అంశంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తమ పిల్లలను సత్ప్రవర్తనతో సక్రమమైన మార్గంలలో నడిచేలా చూసుకోవవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఎస్సై తల్లిదండ్రులకు సూచించారు.

భార్య ఫిర్యాదు మేరకు భర్త పై కేసు నమోదు

డి.హీరేహాళ్, జనవరి 27 ప్రభాతవార్త:

తన భర్త వేధింపులు భరించలేకపోతున్నానని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎస్సై వివరాల మేరకు సోమవారం డి.హీరేహాళ్ గ్రామానికి చెందిన మహిళకు 18ఏళ్ల క్రితం తిప్పేస్వామితో వివాహం అయ్యిందన్నారు. వారికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నాట్లు తెలిపారు. తన భర్త రోజు మధ్యం సేవించి వచ్చి శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్సై చెప్పారు.

విద్యార్థులకు బహుమతి అందించిన టిడిపి నాయకులు బసవరాజ్



బహుమతులు అందిస్తున్న బసవరాజ్

కణేకల్లు, జనవరి 27 ప్రభాతవార్త:

పదవ తరగతిలో ఈ ఏడాది ఉత్తమ ఫలితాలఉు సాధించిన విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ నాయకులు గోవులాపురం బసవరాజు ఆధ్వర్యంలో బహుమతులు అందిస్తామని తెలిపారు. జడ్పిహెచ్ఎస్ పూలచర్ల నందు 500మంది విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు అందించారు. ఈ సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలఉు సాధించిన విద్యార్థులకు మొది బహుమతి రూ.25వేలు, రెండవ బహుమతి గా రూ.10వేలు మూడవ బహుమతిగా రూ.5వేలు బహుమానం ప్రకటించి మేలైన ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్రిస్వామి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసి బసవరాజుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నగేష్‌రెడ్డి, గోపాల్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నందమూరి బాలకృష్ణ చిప్రటానికి పాలాబిషేకం.

బాలయ్య చిత్రపటానికి పాలాబిషేకం చేస్తున్న దృశ్యం.

రాయదుర్గం, జనవరి 27 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం రిపబ్లిక్ డే సందర్భంగా ప్రకటించిన పద్మ అవార్డుల్లో భాగంగా తెలుగు రాష్ట్రానికి చెందిన ప్రఖ్యాత నలుడు నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు ప్రకటించినందున రాయదుర్గం బాలకృష్ణ అభిమాన సంఘం సభ్యులు సంబరాలు చేసుకున్నారు. సోమవారం పట్టణంలోని వినాయకసర్కిల్ నందు అధ్యక్షుడు కె. సత్యనారాయణ ఆధ్వర్యంలో గుమ్మఘట్ట, రాయదుర్గం రూరల్, కణేకల్లు మండలాల అభిమానులు కేక్‌కట్‌చేసి చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఈ సందర్భంగా జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపురం సిద్దప్ప, సత్తి, తదితరులు పాల్గొన్నారు.

2025 సంవత్సరం డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ మరియు డైరీని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం పట్టణంలోని కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాల ఆవరణంలో జేవివి ఆధ్వర్యంలో 2025సంవత్సరం డైరీ మరియు క్యాలెండర్ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకీ పెరుగుతున్న మూఢనమ్మకాలను తొలగించి ప్రజల్లో సైన్స్‌పట్ల అవగాహన కల్పించడానికి జన విజ్ఞాన వేదిక ఎందరో మేధావులు, శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, సామాజిక సేవకులు సహకారంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఉన్నత పాఠశాలలో కూడా సైన్స్‌పట్ల విద్యార్థులఉు అభివృద్ధిని పెంచడం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెసిజిహెచ్ఎస్ ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, జిల్లా జెవివి కనీన్వనర్ కన్నేపల్లి చిత్తప్ప, నియోజకవర్గం జెవివి కన్వీనర్ కనమిత తిమ్మారెడ్డి, తెలుగు లెక్చరర్ మల్లప్ప, హరినాథ్‌రెడ్డి, రాఘవేంద్ర, మహంతిష్, పాటిల్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, లెచ్చరర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్, డిసెంబర్‌లో భర్త మరణించిన వారికే వితంతు పెన్షన్లు అంట.

ఇదేక్కెడి న్యాయం అంటూ వితంతు మహిళలు ఆవేదన...

ఫిర్యాదులు స్వీకరిస్తున్న తహసీల్దార్ నాగరాజు

రాయదుర్గం, జనవరి 27 ప్రభాతవార్త:

ప్రస్తుతం ప్రభుత్వం అనర్హత పెన్షన్లను గుర్తించడంలో భాగంగా రాయదుర్గం మండలంలోని రాయంపల్లి గ్రామంలో 12మంది వితంతు మహిళలకు పెన్షన్లు రావడం లేదని సోమవారం తహసీల్దార్ కార్యాలయంకు వచ్చి తహసీల్దార్ నాగరాజుకి వినతిపత్రం అందించారు. గ్రామానికి చెందిన కురుబ లక్ష్మీదేవి, కురుబ శివరుద్రమ్మ, హరిజన అంజినమ్మ, గొల్లతిప్పక్క అనే వితంతు మహిళలు తమ భర్తలకు ప్రభుత్వం నుండి సామాజిక పెన్షన్లు అందేవని, తమ భర్తలు చనిపోయినా అర్హత కలిగిన తమకు పెన్షన్లు మంజూరు చేయడం లేదని తహసీల్దార్ నాగరాజు వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ నవంబర్ నెల తరువాత భర్తలు చనిపోయిన వారికి మాత్రమే పెన్షన్లు ఇస్తామని, అంతకు ముందు చనిపోయిన వారికి వర్తించదని చెప్పడంతో వితంతు మహిళలు అన్యాయం చేయడం ఏమిటని మాజీ ఎంపిటిసి సభ్యుడు రామాంజినేయులు మండిపడ్డారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేక మంది అర్హత కలిగిన వితంతువులకు ప్రభుత్వం న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. తహసీల్దార్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి పంపిస్తామని తెలిపారు.

అతిథి అధ్యాపక పోస్టు దరఖాస్తుకు ఆహ్వానం.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రఘురామమూర్తి

రాయదుర్గం రూరల్, జనవరి 27 ప్రభాతవార్త:

పట్టణ సమీపంలోని కేటిఎస్ డిగ్రీ కళాశాలలో బీకాం విద్యార్థులకు సెకండ్ మరియు ఫోర్త్ సెమిస్టర్లకు మాత్రమే కంప్యూటర్ అప్లికేషన్స్ బోధించడానికి అవసరమైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రఘురామమూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేయబోవు వారఉు ఎంఎస్సీ, ఎంసీఏ, ఎంటెక్ కంప్యూటర్స్ నందు 55శాతం మార్కులు పొంది ఉండాలన్నారు. ఆయా సబ్జెక్టులలో ఎస్ఈటి, ఎన్ఈటి క్వాలిఫైడ్ అయిన అభ్యర్థులకి ప్రాధాన్యత ఉండునని, కనుక అభ్యర్థులు తమ అర్హత దృవపత్రాలతో రేపు (బుధవారం)కళాశాల కార్యాలయంలలో ఉదయం 10గంటలకు సంప్రదించాలని తెలిపారు.

ఉత్తమ అవార్డు అందుకున్న వీఆర్వో జయ రామ్

కంబదూరు, జనవరి 27, ప్రభాతవార్త

అవార్డు అందుకుంటున్న గ్రామ రెవెన్యూ అధికారి

విధి నిర్వహణలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించిన కంబదూరు మండలం రాంపురం గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న జయ రామ్ ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. జనవరి 26 అనగా ఆదివారం రోజు అనంతపురంలో జరిగిన 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా వీఆర్వో జయరామ్ ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత ఉత్సాహంగా సేవలందిస్తానని పేర్కొన్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న వీఆర్వో జయరామ్ కు మండల తహశీల్దార్ బాలకిషన్, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

సీజనల్ వ్యాధులపై ముందు జాగ్రత్తలు పాటించండి డాక్టర్ రాజేష్ కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రాజేష్ కుమార్

బ్రహ్మసముద్రం జనవరి 27 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో నెలవారీ సమీక్షా సమావేశం జరిగింది. సిబ్బంది ఉద్దేశించి వైద్యాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఎన్.సీ.డీ సర్వే, కుష్ఠ వ్యాధి నిర్ధారిత సర్వే, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం సర్వేలు వంద శాతం పూర్తిగా చేయాలని, ఎవరినీ వదలకుండా ప్రతి ఒక్కరి డేటా ఆన్ లైన్‌లో పొందుపరచాలని తెలిపారు. అదేవిధంగా పల్లెల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశం అనంతరం సిబ్బందియొక్క జనవరి నెలకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రామలక్ష్మి, హెల్త్‌అసిస్టెంట్‌లు, ఎం ఎల్ హెచ్.పీలు, ఎఎన్ఎమ్‌లు పాల్గొన్నారు.

వైసిపి నాయకులతో మాట్లాడుతున్న తహశీల్దార్

టెలికాం అక్రమ త్రవ్వకాలను ఆపాలని వైసీపీ ధర్నా

కంబదూరు, జనవరి 27, ప్రభాతవార్త

మండల పరిధిలోని కదిరిదేవరపల్లి, ములకనూరు, కంబదూరు మీదుగా బైపాస్ రోడ్డు పరిధిలో అక్రమంగా చేపడుతున్న ప్రైవేట్ టెలికాం త్రవ్వకాలను వెంటనే నిలిపివేయాలంటూ సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట వైఎస్ఆర్సిపి నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ ప్రైవేట్ టెలికాం సంస్థల సంస్థలు త్రవ్వకాలు చేపట్టి మట్టిని రోడ్డు మీదే వదిలేయడం వల్ల ఇప్పటికే ప్రమాదాలు జరిగి కొందరు మరణించారని తెలిపారు. అనుమతులు అతిక్రమించి రోడ్డు పరిధిలో త్రవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు గ్రీవెన్స్ లో అర్జీలు ఇచ్చినప్పటికీ పట్టించుకోనే నాధుడే కరువయ్యారని ఆగ్రహం చేశారు. తూతూ మంత్రంగా అధికారులు రోడ్డును పరిశీలించి వెళ్లిపోయారని వాపోయారు. సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ధర్నాకు స్పందించిన తహశీల్దార్ బాలకిషన్ సమస్యను పరిష్కరిస్తామని వైసీపీ నాయకులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుద్దెళ్ళ నాగరాజు, వైసిపి నాయకులు రాళ్ల అనంతపురం భీమేష్, డాక్టర్ బొమ్మయ్య, వడ్డే వెంకటప్ప, మల్లూరి వెంకటేశులు , అండేపల్లి రామాంజనేయులు, కిరణ్, రాజు,రవి తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలి - ఎస్ఐ

హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ నరేంద్ర

లేపాక్షి, జనవరి 27 ప్రభాతవార్త

ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలని లేపాక్షి ఎస్ఐ నరేంద్ర సూచించారు. సోమవారం మండలంలోని చోళసముద్రం టోల్‌గేటు సమీపంలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా హెల్మెట్ వినియోగంపై సోమవారం వాహనదారులకు అవాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐమాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌వాడడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. హెల్మెట్ వినియోగించడంద్వారా ప్రమాద సమయంలో ద్విచక్రవాహనదారులు తమ ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. చిన్న పొరపాటు జీవితాన్ని అంధకారంలోకి నెట్టేస్తుందన్నారు. హెల్మెట్ వినియోగించని వాహనదారులకు అపరాధ రుసుము విధిస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

గత ప్రభుత్వంలో మా భూమిని నొక్కేశారు అంటూ తహశీల్దార్ ఆఫీస్ ముందు రైతు ఫ్యామిలీ ధర్నా

-మాజీ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ అనుచరులు మా భూమిని పాసుబుక్‌లోకి ఎక్కించుకున్నారని ఆరోపణ

-అందరి రికార్డు పరిశీలించి న్యాయం చేస్తాం..తహశీల్దార్

తహశీల్దార్ కార్యాలయం ముందు బైటాయించిన రైతు కుటుంబం

గోరంట్ల, జనవరి 27 ప్రభాతవార్త

మండలంలోని కోటకమ్మవారిపల్లి పంచాయతీ పరిధిలోని ఎర్రయ్యగారిపల్లి గ్రామానికి చెందిన రైతు కుటుంబం మాకు చెందాల్సిన భూమిని మా దాయాదులే మా ప్రమేయం లేకుండా గత ప్రభుత్వ హయాంలో వారి పాస్ బుక్‌లోకి ఎక్కించుకున్నారని ఆరోపిస్తూ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం కుటుంబసమేతంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రయ్యగారిపల్లి గ్రామానికి చెందిన రైతులు కృష్ణారెడ్డి, లక్ష్మీదేవి వారి కుమారుడు చంద్రరెడ్డిలు తహశీల్దార్ కార్యాలయం ముందు బైటాయించి నిరనస తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మారుతిప్రసాద్‌కు ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదులో భాగంగా వారు వివరాలు వెల్లడిస్తూ కోట కమ్మవారిపల్లి గ్రామం రెవెన్యూ పొలంలో మా పూర్వీకుల నుండి సంక్రమించిన ఆస్తిని గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ అనుచరులు పాసుబుక్కులు చేయించుకున్నారని ఈ సంఘటనపై పెనుకొండ కోర్టుకు సైతం వెళ్లామని ప్రస్తుతం కోర్టులో విచారణలో వుందని అలాంటి సందర్భంలో ఆ భూమిని విక్రయించి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంటూ ఇదివరకే రెండు విడతలుగా తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా లిఖితపూర్వక ఫిర్యాదుతో పాటు మా భూమికి సంబంధించిన కొన్ని పత్రాలను సైతం తహశీల్దార్‌కు అందచేస్తున్నామని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

పాత్రికేయులతో మాట్లాడుతున్న తహశీల్దార్

తహశీల్దార్ వివరణ : ఈ సంఘటనపై తహశీల్దార్ మారుతిప్రసాద్ స్పందిస్తూ గతంలో మంజూరైన పాసుబుక్కులను రద్దు చేయడం జాయింట్ కలెక్టర్ చేతుల్లో వుంటుందని బాధితులు ఫిర్యాదు చేస్తే సంబంధిత సర్వే నెంబర్లలో రైతులందరికి నోటీసులు పంపించి హక్కు పత్రాలను పరిశీలించి అర్హులను గుర్తిస్తామని తెలిపారు.

అవార్డు గ్రహీతలకు ఘనంగా సన్మానం

అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జనవరి 27 ప్రభాతవార్త

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన అధికారులు బ్రహ్మసముద్రం ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తున్న నందకిషోర్ ఎఫ్ఎసి ఎంపీడీవో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ ఆర్ డి పండరీష్ ఎఫ్ఎసి ఏపీఓ గా విధులు నిర్వహిస్తున్న వీరిద్దరికీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారుల అవార్డును అందుకున్న సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది సోమవారం వారిని సాలువ పూలహారాలతో ఘనంగా వారి సేవలకు సత్కారం అందించారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

క్షత గాత్రుడు రక్త గాయాలతో ఉన్నమస్తాన్.

ఆర్టీసీ బస్సును ఢీ కొన్న ద్విచక్ర వాహనం

కొత్తచెరువు జనవరి 27 ప్రభాతవార్త.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం దృశ్యం

మండల పరిధిలోని శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం సమీపంలో సోమవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాలు మేరకు కొత్తచెరువు మండల కేంద్రానికి చెందిన టెంకాయల మస్తాన్ తన సొంత పనులు నిమిత్తం బుక్కపట్నం వైపు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా కదిరి నుంచి కొత్త చెరువు కి వస్తున్న ఆర్టీసీ బస్సు ను ద్విచక్ర వాహనం అదుపుతప్పి బస్సును ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది మస్తాన్ కాలుకి , తలకి తిర్వమైన రక్త గాయాలు అయ్యాయి హుటాహుటిన అంబులెన్స్ ఆధ్వర్యంలో సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి తరలించారు అక్కడ ప్రథమ చికిత్స చేసి అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నట్లుగా తెలిపారు కి సంఘటనపై పోలీసులు విచారించి దరాప్తి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

బాలయ్యకు పద్మభూషణ్ కేటాయింపుపై సంబరాలు

కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న తేదేపా నాయకులు

చిలమత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త

సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు కేటాయింపుపై హర్షం వ్యక్తం చేస్తూ చిలమత్తూరు మండల కేంద్రంలో సోమవారం టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. అనంతరం టిడిపి మండల అధ్యక్షులు రంగారెడ్డితో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ బాలయ్య సేవా కార్యక్రమాలతో పాటు సినీపరిశ్రమలో బాలయ్య ప్రాముఖ్యతను గుర్తించి కేంద్రం ఈ అవార్డును ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. బాలయ్య సమాజానికి చేసిన, చేస్తున్న సేవలపై వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి కార్పోరేషన్ డైరెక్టర్ గంగాధర్, టిడిపి నాయకులు నందమూరి బాలకృష్ణ, అభిమానులు, తెలుగుయువత నాయకులు, పాల్గొన్నారు.

బిసి గురుకులంలో 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చిలమత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త

మహాత్మాజ్యోతిరావుపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయంలో 5వ తరగతి ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని టేకులోడు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ఇంగ్లీష్ మీడియంలో విద్యార్థులను ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేసి వారికి సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. స్థానిక టేకులోడు మహాత్మాజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో మొత్తం 80 సీట్లు వున్నాయని దరఖాస్తులను ఫిబ్రవరి 15 నుండి మార్చి 15వతేదీలోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. 2014 సెప్టెంబర్ 1వతేదీ నుండి 2016 ఆగస్టు 31వతేదీ మధ్య పుట్టిన బిసి అభ్యర్థులు 2013 సెప్టెంబర్ 1 నుండి 2016 సెప్టెంబర్ 31న మధ్య పుట్టిన ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు 2023-24, 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3,4 తరగతులు చదివిన వారై వుండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం ఏడాదికి లక్ష రూపాయలు మించరాదన్నారు. కాగా వెబ్‌సైట్‌లో ఎంజెపిఏపిబిసిడబ్ల్యుఆర్ఈఐఎస్,ఏపిసిటి ఎఫ్ఎస్ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9866559655కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

గుమ్మఘట్ట, జనవరి 27 ప్రభాతవార్త:

మండల పరిధిలోని 75వీరాపురం గ్రామ సచివాలయం నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున ప్రత్యేక ఆధార్ ఎన్రోల్మెంట్ కేంద్రంనందు ఆధార్‌కార్డులేనివారు మరియు (0-6సంవత్సరాలు) అంగన్వాడీ కేంద్రములోని పిల్లలు, పాఠశాల విద్యార్థులు, కొత్తగా బాల ఆధార్ నమోదు మరియు ఆధార్ లోని మార్పులు, చేర్పులు కొరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కలెక్టరేట్ వద్ద నిరసన

జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తున్న వాల్మీకి నాయకులు

పుట్టపర్తి టౌన్ జనవరి 27 ప్రభాతవార్త

వాల్మీకి బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం పుట్టపర్తి పట్టణంలోని గణేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు వాల్మీకి సంఘం నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కారవేదికలో భాగంగా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పలు నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బంగారు కృష్ణమూర్తి మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచే వాల్మీకులు వేట వృత్తితో జీవనం సాగించేవారని పేర్కొన్నారు. ఆ కాలంలోనే వాల్మీకి బోయ కులస్తులకు ఎటువంటి ఆర్థికవనరులు లేవని బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించి ఎస్టీ జాబితాలో చేర్చి ఉపాధి కలిగించడం జరిగిందన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా వాల్మీకులు ఎస్టీ జాబితాలోనే కొనసాగారని గుర్తుచేశారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ఒక ప్రభుత్వం చేసిన కుట్రలో భాగంగా వాల్మీకులను ఎస్టీ నుంచి బీసీ జాబితాలోకి మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి సంఘాలు ఉద్యమాలు చేయడంతో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కావున కేంద్ర, రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు ఓఆర్.జిఐ అభ్యంతరాలను తిప్పికొట్టి, దశాబ్దాల తరబడి సరైన హోదాను నిరాకరిస్తున్న వాల్మీకి సమాజానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంజనాదేవి, సురేష్ బాబు, కృష్ణ, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవేణి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాగేశ్వరి, నల్లమాడ అధ్యక్షురాలు సుజాత, పుట్టపర్తి నాయకులు శ్రీరాములు,శంకర, ఓడిసి అధ్యక్షుడు ఆదినారాయణ, ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 14 గొర్రెలు మృతి

మడకశిర జనవరి 27 ప్రభాతవార్త:

మండల పరిధిలోని తురకవాండ్లపల్లి గ్రామంలో ని గొర్రెల కాపరి ఈరప్పకు సంబంధించిన 14 గొర్రెలు ఒక మేక పై కుక్కలు దాడి చేయడంతో రొప్పం లో ఉన్న గొర్రె పిల్లలతో పాటు 14 గొర్రెలు ఒక మేక మృతి చెందాయి. గొర్రెల కాపరి ఈరప్ప మాట్లాడుతూ కుక్కల దాడిలో 14 గొర్రెలు మృతిచెందడంతో తనకు సుమారు రూపాయలు 60 వేలు నష్టపోయానని ఆవేదన

చీపురుతో రోడ్డును ఊడ్చి నిరసన తెలిపిన గ్రామస్తులు

శింగనమల, జనవరి 27 ప్రభాతవార్త

జిల్లా కేంద్రం నుంచి అమరావతికి పోయే ఆరు లైన్ల 544డి రహదారి మరుపకొమ్మ నుంచి నియోజకవర్గ కేంద్రానికి రహదారి లేకుండా అధికారుల నిర్లక్ష్యం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు సి.వెంకటేషులు పేర్కొన్నారు. సోమవారం అధికారుల తీరుకు నిరసనగా మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం గ్రామస్తులు గ్రామంలోని రోడ్డును చీపుర్లతో ఊడుస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డి.చిన్నప్ప యాదవ్, సి.వెంకటేష్ మాట్లాడుతూ.. శివపురం గ్రామానికి వేసిన బస్‌స్టాఫ్ సౌకర్యం, శింగనమల కేంద్రానికి ఎందుకు రహదారి చూపించలేదని, అధికారులు, సమాధానం చెప్పాల న్నారు. ఆ గ్రామానికి ఉన్న ప్రాధాన్యత నియోజకవర్గ కేంద్రానికి లేదా, అధి కారులు ఒకసారి ఆలోచించాలన్నారు. ఈ రహదారి అంశం పైన గత రెండు నెలల క్రితం యువకులు గ్రామస్తులతో కలిసి జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించగా రెవెన్యూ అధికారులు మాట్లాడి అక్కడి నుంచి రోడ్డు ఏర్పాటు చేసి డిజిటలైజేషన్ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇంత వరకు డిజిటలైజేషన్ బోర్డు ఏర్పాటు చేయలేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు స్పందించి శింగనమల కేంద్రానికి వచ్చే రహదారిలో బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ జిల్లా కలెక్టర్ వినోద్‌కుమా ర్‌లు స్పందించి అనంతపురం నుంచి తాడిపత్రికి, తాడిపత్రి నుంచి అనం తపురంకు వచ్చే బస్సులు తిరిగి పాత రోడ్డు నుంచి తిరిగేలా ఆదేశాలు ఇవా లని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మధు యాదవ్, చేనేత మధు, భయన్న, రామాంజినేయులు, వీరనాగప్ప, టిడిపి నాయకులు ఎరిస్వామి, శంకర్‌నారాయణ, జడేజా, మసూద్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

రోడ్డును చీపుర్లతో ఊడుస్తున్న గ్రామస్తులు

పారిశ్రామిక రంగానికి సీఎం చంద్రబాబు, నారాలోకేష్ వెలుగులు తెస్తున్నారు

- దావోస్ పర్యటన విజయవంతం కావడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం - వైసీపీ పాలనలో ఒక్క పరిశ్రమ కూడా స్తాపించలేదు - జిల్లా పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్

అనంతపురం అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త

జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనతో.. అంధకారంలో ఉన్న పారిశ్రామిక రంగానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి శాఖ మంత్రి నారాలోకేష్ వెలుగులు తెస్తున్నారని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, ఇతర టిడిపి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. దావోస్ పర్యటన విజయవంతంపై హర్షం వ్యక్తం చేశారు. మైనస్ 6 డిగ్రీల ఉష్ణోగ్రతలలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ ఎంతో శ్రమించి రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొస్తున్నారని అన్నారు. రాష్ట్రం కోసం ఎముకలు క ఒరికే చలిని కూడా లెక్క చేయలేదని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో తీసుకురాలేని పెట్టుబడులను ఏడు నెలల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకొస్తున్నారని ఆయన అన్నారు. దావోస్‌లో ప్రతి పారిశ్రామిక వేత్తను కలిసి, రాష్ట్రంలో ఉన్న వనరుల గురించి వివరించి పెట్టుబడులను ఆకర్షించారన్నారు. కేవలం ఆంధ్రప్రదేశ్‌కి మాత్రమే కాకుండా, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎదేశంలోనే పెట్టుబ డులు పెట్టాలని ఆయన మాట్లా డిన తీరును ప్రతి ఒక్కరు ప్రశం సిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, తలారి ఆదినారాయణ, మాజీ మేయర్ స్వరూప, రాయల్ మురళీ, సింగనమల ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవ రెడ్డి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్, టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటప్ప, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజశ్విని, తెలుగు మహిళా నాయకురాలు వడ్డే భవాని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేయర్, వైసీపీ నేతలు

డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల విడుదల

అనంతపురం న్యూటౌన్, జనవరి 27 ప్రభాతవార్త

నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో గత డిసెంబర్‌లో ని ర్వహించిన డిగ్రీ మొదటి సెమిస్టర్ డిసెంబర్ 2024 ఫలి తాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.పద్మశ్రీ విడుదల చేశా రు. మొదటి సెమిస్టర్ ఫలితా ల్లో బిఏ 62 శాతం, బికాం 57 శాతం, బిఎస్సీ 60 శాతం, బిబిఏ 48 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొదటి సెమిస్టర్ తోపాటు నవంబర్ 2024లో నిర్వహించిన మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలకు సంబ ంధించి రీవాల్యూయేషన్ కొరకు 29-01-2025 నుంచి 4-02-2025 వరకు దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రామకృష్ణ, పరీక్షలు విభాగం అధికారులు చలపతి, శ్రీనివాసులు, నాగార్జున, వివిధ వవిభాగ అధిపతులు పాల్గొన్నారు.

పంచాయితీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌కు ఉత్తమ అవార్డు

కూడేరు, జనవరి 26 ప్రభాతవార్త

మండలంలో పంచాయితీ రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్‌గా విధులు నిర్వ హిస్తున్న చింతపల్లి రమణ య్యకు ఉత్తమ అవార్డు లభించింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం అనం తపురం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. గత ముప్పై సంవత్సరాలుగా ఉత్తమ సేవలు అందించినందుకుగా ను ఆయనకు ఈ అవార్డు లభించింది. దీంతో ప్రస్తుతం ఆయన పని చేస్తున్న కూడేరులోని ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సి.రమణయ్య మాటాడుతూ.. తనకు ఉత్త అవార్డు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ మరింత అంకితభావంతో విధులు నిర్వర్తిస్తానని తెలిపారు.

నగరంలో దౌర్జన్య పరులను కట్టడి చేయండి

- నగర ప్రశాంతతను కాపాడండి - కూటమి నేతల అరాచకాలపై పోలీసు యంత్రాంగం చర్యలు చేపట్టండి - నగర మేయర్ మహ్మద్ వసీం, వైసీపీ నేతలు

అనంతపురం సిటీ, జనవరి 27 ప్రభాతవార్త

దౌర్జన్య పరులను కట్టడి చేసి నగర ప్రశాంతతను కాపాడాలని నగర మేయర్ మహ్మద్ వసీం, వైసీపీ నేతలు సూచించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో నగర మేయర్ మహ్మద్ వసీం, వైసీపీ నగరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ నగర విభాగం అధ్యక్షులు మన్సూర్‌లు విలేకర్ల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల నుంచి అనంతపురం నగరంలో దాడులు, దౌర్జన్యాలు, భూ కబ్జాలు, సెటిల్‌మెంట్లు, కక్షసాధింపు చర్యలు అధికమయ్యాయని, విమర్శించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నాటి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో నగరంలో శాంతియుత పాలన ప్రశాంతత నెలకొని ఉండేదన్నారు. జిల్లా కేంద్రం కావడంతో అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని స్వేచ్ఛా యుత వాతావరణంలో జీవించే వారన్నారు. అయితే కూటమి నేతలు ఇచ్చాన హామీలను నమ్మి టిడిపి అభ్యర్థిని అనంతపురంలో గెలిపిస్తే ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా రోజురోజుకు దౌర్జన్యాలు, బెదిరింపులు ఎమ్మెల్యే అనుచరుల పేరిట చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే అనుచరులమంటూ చికెన్ సెంటర్ల నిర్వహకులతో వసూళ్లు, చౌకధాన్యపు బియ్యం కొనుగోలు అక్రమ కొనుగోలు దార్లతో కమిషన్లు అడగడం, బెల్టుషాపులు ఏర్పాటు చేయడం, ఎగ్జిబిషన్ నిర్వాహకులతో డబ్బులు డిమాండ్ చేయడం, కాంట్రాక్టర్లు పనులు చేస్తే కమిషన్లు అడగడం వంటి వసూళ్లపై అనునిత్యం పత్రికలు, ఛానెళ్లలో వస్తున్న పోలీసు యంత్రాంగం చర్యలు చేపట్టక పోవడం ఏమిటన్నారు. నరగంలో రోజుకొక దాడి, దౌర్జన్యం, భూ కబ్జాలు జరుగుతున్నాయని, నగరంలో ఉండాలంటే ఎమ్మెల్యే మనిషి అయి ఉండాలని, లేదా టిడిపి కార్యకర్తలు అయినా ఉండాలని వారు చేస్తున్న దౌర్జన్యాలను పట్టించుకోకుండా అణగిమనిగి ఉండాలన్న పరిస్థితి కనిపిస్తోందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని విమర్శించారు. ముస్లిం వ్యక్తిపై టిడిపి నేత రాయల్ మధు దాడికి పాల్పడటం, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు కానిస్టేబుల్ చితక బాదటం, యువకుడిపై ట్రాఫిక్ పోలీసు దాడికి పాల్పడటం వంటి సంఘటనలు జరుగు తున్నా జిల్లా కేంద్రంలో పోలీసు ఉన్నతాధికారులు ఉన్నప్పటికీ పట్టించు కోకపోవడం సమంజసం కాదన్నారు. నగరంలో జరుగుతున్న దౌర్జన్యాలు, కబ్జాలు ఎమ్మెల్యే దగ్గుపాటికి తెలిసే జరుగుతన్నాయని, అలాంటి వాటిని కట్టడి చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేనే ఉందన్నారు. ఇప్పటికైనా నగర ప్రశాంతతను కాపాడే దిశగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తోపాటు పోలీసు యంత్రాంగం కృషి చేయాలని వారు సూచించారు. విలేకర్ల సమావేశంలో కార్పోరే టర్లు రహంతుల్లా, కమల్‌భూ షణ్, వైసీపీ నేతలు ఖరీఫ్, కుళ్లాయిస్వామి, కాకర్ల శీనా, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేయర్, వైసీపీ నేతలు

ఎబివిపి (అఖిల భారతీయ విద్యార్థి పరిషత్) రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అఖిల్ కుమార్‌రెడ్డి

అనంతపురం న్యూటౌన్, జనవరి 27 ప్రభాతవార్త

ఈ నెల 24, 25, 26 తేదీలలో విశాఖపట్నంలో జరిగిన ఎబివిపి 43వ రాష్ట్ర మహాసభలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్య దర్శిగా అనంతపురంలోని శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బి చదువుతున్న అఖిల్ కుమార్‌రెడ్డిని రాష్ట్ర సంయుక్త కార్యద ర ఇశగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు నూజిళ్ల శ్రీనివాసులు తెలిపారు. గతంలో తాడిపత్రి నగర సహాయ కార్యదర్శిగా, నగర కార్యదర్శిగా, అనం తపురం జిల్లా కన్వీనర్‌గా పనిచేశాడు. ప్రస్తుతం విభాగ్ (అనంతపురం, సత్య సాయి జిల్లాలు) కన్వీనర్‌గా పని చేస్తున్నాడు. ఈ సందర్భంగా అఖిల్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా ఎన్నిక చేసినందుకు విద్యార్థులలో జాతీయ భావాలు పెంచుతూ, దేశ భక్తిని పెంపొందిస్తూ విద్యారంగ సమస్యలపై ఎటువంటి రాజీలేకుండా పోరాటం చేస్తూ శక్తి వంచన లేకుండా పని చేస్తానని తెలిపారు

రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అఖిల్ కుమార్‌రెడ్డి

హ్యాండ్ కంపెనీ ఆధ్వర్యంలో ఉచిత పండ్ల చెట్ల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

కూడేరు, జనవరి 26 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యా వుల కేశవ్ ఆదేశాల మేరకు హ్యాండ్ కంపెనీ ఆధ్వ ర్యంలో ఒక్కొ రైతుకు ఒక ఎకరం నుం చి వంద ఎకరాల వరకు చీని, మామిడి, సపోటా, అల్లు నేరే డు, నిమ్మ, దానిమ్మ పండ్ల చెట్లను రైతుల ఆసక్తి మేరకు ఎ న్ని ఎకరాలైనా ఉచితంగా హ్యాం డ్స్ కంపెనీ చేత సరఫరా చేయ డానికి ముందుకు వచ్చింది. ఈ కంపెనీ వారు ఆదివారం పలు గ్రామాలైన మరుట్ల, ఉదిరిపికొండ, శివం పేట, చోళసముద్రం, జయ పురం, కొర్రకోడు రైతులతో కలవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాల్లో చాలా మంది రైతులు సాగు చేసుకునే ందుకు ముందుకు వచ్చారని తెలిపారు. అదే విధంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రా మాలలోనూ ఈ కార్యక్రమంను నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్స్ కంపెనీ అధికారులు ఏరియా కోఆర్డినేటర్ నాగలక్ష్మి, వారి సిబ్బంది, టిడిపి మండల కన్వీనర్ మురళీ, చోళసముద్రం సర్పంచ్ రమాదేవి, వివిధ గ్రామాల టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రుద్రంపేట సర్పంచను పదవి నుండి తొలగించాలి

- ఉపసర్పంచుకు చెక్ పవర్ ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

అనంతపురం కలెక్టరేట్, జనవరి 27 ప్రభాతవార్త

రుద్రంపేట సర్పంచను పదవి నుండి తొలగించాలని సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు ఆ పంచాయతీ ఉపసర్పంచు నరేంద్రరెడ్డి, వార్డు సభ్యులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ రుద్రంపేట పంచాయతీ పరిధిలో సర్పంచు, అక్కడ పనిచేసిన కార్యదర్శులు కుమ్మక్కై కొన్ని లక్షల రూపాయల పంచాయతీ నిధులను స్వాహా చేశారని ఉపసర్పంచుతో పాటు వార్డు మెంబర్లు పలు రకాల ఆరోపణలు చేశారు. దీనిపై లోకాయుక్తలో కూడా కేసు నడుస్తోంది. అవినీతి, అక్రమాలు జరిగాయని విచారణ చేసి డిఎల్‌పిఒ కూడా నిగ్గుతేల్చారు. సర్పంచు చెక్ పవర్ రద్దు చేశారు. కొందరు కార్యదర్శులను సస్పెండ్ చేశారు. ఇంకా విచారణ చేస్తే సర్పంచు పద్మావతి కోట్ల రూపాయల అవినీతి అక్రమాలకు పాల్పడిన విషయం వెలుగులోకి వస్తాయి. ఇంకా ఆమె చేసిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలని కోరారు. ఆమెన సర్పంచు పదవి నుండి తొలగించాలని కోరారు. ప్రస్తుతం రుద్రంపేట పంచాయతీలో అభివృద్ధి పనులు సరిగా జరగడంలేదని సర్పంచుకు చెక్ పవర్ రద్దు చేసి స్పెషల్ ఆఫీసర్‌కు చెక్ పవర్ ఇవ్వడంతో అభివృద్ధి పనులకు ఆటంకం జరుగుతోందని రుద్రం పేట పంచాయతీలోని వార్డు సభ్యులందరూ కలిసి జిల్లా కలెక్టర్ ఎదుట ఆవేదన చెం దారు. అనంతపురం రూరల్ పరిధిలోని రుద్రంపేట పంచా యతీ చాలా పెద్దదని ఆ పంచా యతీలో దాదాపు 30 వేల మందికి పైగా ఓటర్లు వున్నారన్నారు. ఇప్పటికే పలుమార్లు సర్పంచును పదవి నుండి తొలగించాలని కోరుతున్నారు. అలాగే ఉపసర్పంచుకు చెక్ పవర్ ఇచ్చి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నామని వారు తెలియచేశారు. ఈ విషయాన్ని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకుని పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని వారు కోరారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న రుద్రంపేట ఉపసర్పంచు, వార్డు సభ్యులు

అనంత బాలోత్సవానికి ఉపాధ్యాయ నాయకుడి విరాళం

అనంతపురం న్యూటౌన్, జనవరి 27 ప్రభాతవార్త

అనంత బాలోత్సవం పిల్లల పండుగ 5 ఫిబ్రవరి 14, 15, 16 తేదీలలో ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్‌లో జరగబోతున్నది. ఈ కార్యక్రమానికి ఎస్టఇయు సంఘ నాయకులు ఎన్.రమణారెడ్డి, రూ.10,116లను అనంత బాలోత్సవ కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.సావిత్రికి, కమిటీ మెంబర్ ఎస్‌వివి రమణయ్యకి అందజేశారు. ఈ సందర్భంగా వి.సావిత్రి మాట్లాడుతూ.. అనంత బాలోత్సవంలో 36 అకడమిక్, 26 సాంస్కృతిక విభాగాల్లో 62 ఈవెంట్లలో పోటీలు విద్యార్థిని విద్యార్థుల మధ్య అన్ని ప్రభుత్వ, మున్సిపల్, ప్రైవేట్, ఎయిడెడ్, కార్పోరేట్ పాఠశాలల మధ్య అనంతపురం జిల్లా వ్యాప్తంగా పాల్గొనబోతున్నారు. ఈ బాలోత్సవం దిగ్విజయంగా చేయవలసిందిగా కోరు తున్నారు. బాలబాలికలలో దాగి ఉన్న ప్రతిభను వెనక్కి తీయడానికి శాస్త్ర, సాంకేతిక పరిశోధనలను ప్రోత్సహిం చడానికి ఈ బాలోత్సవాలు తోడ్పడ తాయని తెలిపారు. ఈ బాలోత్సవానికి అనంత ప్రజలు, దాతలు సహకరిం చాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రిక, రామాం జినమ్మ, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

అనంత బాలోత్సవానికి ఉపాధ్యాయ నాయకుడి విరాళం అందజేస్తున్న దృశ్యం

ఘనంగా సోమ ప్రాదోషకాల పూజలు

పామిడి, జనవరి 27 ప్రభాతవవార్త

పట్టణంలోని శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం నందు సోమ ప్రాదోషకాల పూజలు ఘనంగా జరిగాయి. పుష్య మాసశివరాత్రిని పురస్కరించుకుని సోమవారం దేవాలయంలో విశేష పూజలను నిర్వహించారు. వందలాది మంది భక్తాదుల మధ్య పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అనంతరం శివ, పార్వతి, నందిలకు అష్టోత్తర పూజలు చేపట్టి స్వా మి అమ్మవార్ల ప్రాకారోత్సవం జరిపారు. ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న స్వాముల వారిని దర్శించుకున్న భక్తులు పూజలు చేపట్టి తీర్థప్రసాదాలను స్వీకరిస్తూ స్వాముల వారి కృపకు పాత్రులయ్యారు. అర్చకులు భక్తులకు అల్పాహారాన్ని అందజేశారు.

.స్వాముల వారికి అష్టోత్తర పూజలు చేస్తున్న అర్చకులు

వరి పంట సాగు చేసిన రైతులు పంట నమోదు చేయించుకోండి

- మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్

శింగనమల, జనవరి 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీరంగ రా యల చెరువు ఆయకట్టు కింద వరి పంట సాగు చేసిన రైతులు పంట నమోదు చేసుకో వాలని మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, పంట పెట్టిన ప్రతిరైతు పట్టాదారు పాసుబుక్కు, ఆధార్‌కార్డు, ఫోన్ తీసుకొచ్చి రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని, పంట నమోదు చేయించుకొని తంబు వేయకపోతే పంట నష్ట పరిహారం, ఇన్సురెన్స్ లాంటివి వర్తించ వన్నారు. కావున పంట సాగు చేసిన ప్రతిరైతు పంట నమోదు చేసుకోవాలని, సమయం ఇంకా 10 రోజులు మాత్రమే ఉందన్నారు. వరి పంట సాగు చేస్తున్న కౌలు రైతులు కూడా వారి భూ యజమాని అనుమతితో పంట నమోదు చేయించుకోవాలన్నారు.

ఎన్.అన్వేష్‌కుమార్

ఎస్టియు స్టడీ మెటీరియల్ పంపిణీ

అనంతపురం న్యూటౌన్, జనవరి 27 ప్రభాతవార్త

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ నగరపాలక ఉన్నత పాఠశాలయంలో ఎస్టీయూ స్టడీ మెటీరియల్‌ను కె.అనురాధ పిఎస్‌హెచ్ఎం (సర్వేపత్తి ప్రాథమిక పాఠశాల, అనంతపురం) దాత్రుత్వంతో దాదాపు 70 మంది విద్యార్థు లకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు ప్రకాష్‌రావు మాట్లాడుతూ.. మెటీరియల్‌ని అందరు సద్వినియోగం చేసుకుని నూరు శాతం ఉత్తీర్ణత సాధించి మన పాఠశాలకు మంచి పేరు తెస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజినేయులు రాష్ట్ర మున్సిపల్ కమిటీ కన్వీనర్ బి.ఫణిభూషణ్ మాట్లాడుతూ.. భాగా చదివి విద్యార్థులకు ఇంకా మంచి మార్కులు సాధించడానికి నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత తయారు చేయబడింది. కనుక మీరు చదివే టెస్ట్ బుక్స్‌కి అదనంగా దీన్ని జోడించి చదవడం వలన ఉత్తీర్ణతోపాటు మంచి మార్కులు సంపాదించడానికి ఈ మెటీరియల్ దోహద పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షులు మహాదేవి, ప్రసన్న, సౌజన్య, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజినేయులు, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ బి.ఫణిభూషణ్, ఎస్టియు జిల్లా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, ఎస్టియు నగర నాయకులు నౌషద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు ప్రకాష్‌రావు

వైఎస్ఆర్ సిపి బలోపేతంకు కృషి చేస్తాం

- జిల్లా అధ్యక్షులు అనంతకు కృతజ్ఞతలు - ఎస్సీ సెల్ అర్బన్ అధ్యక్షులు పసలూరి ఓబిలేసు

అనంతపురం, జనవరి 27 ప్రభాతవార్త బ్యూరో

వైఎస్ఆర్‌సిపి కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు అంకిత భావం కృషి చేస్తానని అనంతపురం అర్బన్ అసిస్టెంట్ నియోజకవర్గం ఎస్సీ అధ్యక్షులు పసలూరి ఓబిలేసు పేర్కొన్నారు. సోమవారం పసలూరి ఓబిలేసు నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్‌సి చేపట్టుబోవు కార్యక్రమాలు విజయవంతం చేయడానికి క్షేత్ర స్థాయి పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసి ఎన్‌డిఏ కూటమి ఎన్నికలు ముందు ఇచ్చిన హామీలు అమలు చేసేలా ప్రజాపోరాటాలు చెప్పడతామ న్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, ఎస్సీ, సెల్ జిల్లా అధ్యక్షులు మల్లె మీద నరసిం హులు, చామలూరు రాజగోపాల్, మల్లెల వేణుగోపాల్, రాజీవ్ కాలనీ సర్పంచు ఆశాబి, మాజీ సర్పంచు హుస్సేన్, రాజారత్నం, బిసి సేన చంద్రశేఖర్, రామయ్య, బయపరెడ్డి, మాజీ ఎంపిటిసి లక్ష్మి నరసమ్మ, నీలమ్మ, వెంకటేష్, అంజిలీ, దౌల, అంజి, రహీమ్, కార్పోరేటర్ కమల్ భూషణ్, యువ నాయకులు జిమ్ముకుళ్లాయప్ప, ఈశ్వరయ్య, ఆదినారాయణ జిసి, ఓబుళపతి, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ అర్బన్ అధ్యక్షులు పసలూరి ఓబిలేసును సన్మానిస్తున్న దృశ్యం

విద్యుత్‌కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, స్టోర్ హమాలీస్, పీస్ట్, నాన్‌రెగ్యులర్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలి

అనంతపురం న్యూటౌన్, జనవరి 27 ప్రభాతవార్త

విద్యుత్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, స్టోర్ హమాలీస్, పీస్ట్, నాన్‌రెగ్యులర్ ఉద్యోగుల సమ స్యల పరిష్కరించాలని కోరుతూ సోమవారం టెక్నికల్ డిఈ ప్రసాద్‌కి సీఐటియూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జిల్లా అధ్యక్ష కార్య దర్శులు ఎస్.నాగే ంద్రకుమార్, మధు, మహబూబ్‌బాషాలు వినతిపత్రం అందజేశారు. విద్యుత్ నాన్‌రెగ్యులర్ ఉద్యోగ కార్మికులకు ప్రస్తుత ప్రభుత్వం పర్మినెంట్ చేస్తామని, వారికి తగిన పిఆర్‌సి అందిస్తామని గత ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. ఇప్పటికే ముఖ్యమంత్రికి, విద్యుత్‌శాఖ మంత్రికి, ట్రాన్స్‌కో, జెన్కో, సిఎండిలకు, ఇపిడిసిఎల్, సిపిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్, సిఎండీలకు అనేక సార్లు సమస్యలు విన్నవించడం జరిగిందన్నారు. అధికారుల పరిధిలో ఉన్న తక్షణ సమస్యలు కూడా ఇప్పటి వరకు పరిష్కారం చెయ్యకుండా ఆలస్యం చేస్తున్నారన్నారు. మరోవైపు అనేక రంగాలలో మీటర్ రీడర్స్, బిల్ కలెక్టర్స్, స్టోర్ హమాలీలకు ఉపాధి ప్రమాదంలో పడే విధానాలు తీసుకొస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 6వ తేదిన జరిగే మంత్రి మండలి సమావేశంలో చర్చించి సమస్యలు పరిష్కరించాల్సిందిగా కోరారు.

డిఈ టెక్నికల్ ప్రసాద్‌కి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఆర్ఇఎఫ్ రాష్ట్ర కన్వీనర్‌గా ఆర్.నారాయణ నాయక్

అనంతపురం న్యూటౌన్, జనవరి 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో రిజర్వేషన్ ఎంప్లాయీస్ అసోషియేషన్‌ను బలోప

04ATP27_04ATP27.qxd 27-01-2025 PM 11:23 Page 1

జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల వాకథాన్

- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ

అనంతపురం న్యూటౌన్, జనవరి 27 ప్రభాతవార్త

జాతీయ రోడ్డు భద్రతా నెల-2025ను ఈ నెల 16వ తేది నుంచి ఫిబ్రవరి 15 వరకు జరుపుకుంటున్న సందర్భంగా సోమవారం వాకథాన్ కార్యక్రమాన్ని అనంతపురం నగరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వీర్రాజు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా వాకథాన్ నగరంలోని కేఎస్ఆర్ కాలేజ్ నుంచి ప్రారంభమై టవర్‌క్లాక్ వరకు కొనసాగింది. టవర్‌క్లాక్ వద్ద చేరుకున్న తర్వాత, వాకథాన్‌లో పాల్గొన్నవారు మానవ హారం ఏర్పాటు చేసి, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, జెఎస్‌టియు ప్రిన్సిపాల్ సమక్షంలో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎ స్పీ పి.జగదీష్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, టూ-వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ధారణ ఎంతో ముఖ్య మన్నారు. జాయింట్ కలెక్టర్ శివన్‌నారాయణశర్మ మాట్లాడుతూ.. రోడ్డు భద్రతా అవసరంపై ప్రాముఖ్యత ను చెబుతూ ప్రసంగించారు. జాతీయ రోడ్డు భద్రతా నెల- 2025ను ఈ నెల 16వ తేది నుంచి ఫిబ్రవరి 15 వరకు జరు పుకుంటున్నామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. డిటిసి వీర్రాజు మాట్లాడుతూ.. ఈ వాకథాన్ రోడ్డు భద్రతపై అవగాహన కల్పి ంచడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాల ను నివారించడానికి ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ బి. సురేష్ నాయుడు, ఎస్.రమేష్, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు (ఎంవిఐలు) డి.శ్రీనివాసులు, వై.సునీత, డి.మనోహర్‌రెడ్డి, జె.శ్రీనివాసులు, సి.రఘునాథ్, సి. లహరి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్పీ జగదీష్, జెసి శివ నారాయణ శర్మ, డిటిసి వీర్రాజు

ఉత్తమ సేవలకు అరుదైన గౌరవం

- అంగన్‌వాడీ కార్యకర్త జయమ్మకు పురస్కారం - జయమ్మను అభినందించిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి

ఓబుళదేవరచెరువు, జనవరి 27 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఓడిసి-1 అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా పనిచేస్తున్న జయమ్మకు ఉత్తమ సేవా పురస్కారం దక్కింది. విధి నిర్వహణలో ఆమె అందించిన సేలకు గుర్తింపుగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆదివారం పుట్టపర్తిలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, ఐసిడిఎస్ పీడి వరలక్ష్మి జయమ్మకు ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ... విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేయడంవల్లే తనకు ఈ సేవా పురస్కారం దక్కిందన్నారు. ప్రశంసా పత్రం అందుకున్న ఆమెకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, సూపర్ వైజర్ విజయకుమారితో పాటు తోటి అంగన్‌వాడీ కార్యకర్తలు, మిత్రులు అభినందనలు తెలియచేశారు. ఇదే సందర్భంలో కదిరి సిడిపిఓ రాధిక, డేటా ఎం ట్రీ ఆపరేటర్ రఫియా, టైపిస్ట్ శివకుమార్, ఆఫీస్ సబార్డినేట్ జరిన్ తాజ్, అంగన్‌వాడీ కార్యకర్తలు విజయమ్మ, పవనే శ్వరి, ఫాతిమా, శ్రావణి, శోభారాణిలకు కలెక్టర్ టిఎస్ చేతన్ ప్రశంసా ప్రతాలు అందచేశారు.

కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న జయమ్మ

జయమ్మను అభినందిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె

మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు ముహూర్తం ఖరారు

ఫిబ్రవరి 3న చైర్మన్ ఎన్నిక ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ

హిందూపురం, జనవరి 27 ప్రభాతవార్త

ఆరు నెలలుగా ఖాళీగా ఉన్న హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక కు ఎట్టకేలకు ముహూర్తం ఖరారై ంది. ఏపీలో తిరుపతి, నెల్లూరు, ఏలూరు కార్పొరేషన్లకు డిప్యూటీ మేయర్లు, హిందూ పురంతో పాటు నందిగామ, పాలకొండలో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక, బుచ్చిరెడ్డిపాలెం, తుని, నూజి వీడు, పిడుగురాళ్ల మున్సిపాలిటీలలో వైస్ చైర్మన్‌లను ఎన్ను కునేందుకు సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసింది. ఈనెల 30న సమావేశం నిర్వహించి, ఫిబ్రవరి 3న చైర్మన్ ను ఎన్నుకుంటారు. దాదాపు ఆరు నెలల కిందట వైసీపీకి చెందిన మున్సిపల్ చైర్మన్ ఇంద్రజ రాజీనామా చేయడంతో అప్పటినుంచి పదవి ఖాళీ ఉండగా రెండు నెలల కిందట వైస్ చైర్మన్ బలరామిరెడ్డిని చైర్మన్‌గా నియ మిస్తూ మున్సిపల్ డిఎంఏ ఆదేశించడంతో ప్రస్తుతం ఆయన ఆ పదవిలో కొనసాగుతున్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ టిడిపి తరఫున చైర్మన్ సీనియర్ మున్సిపల్ కౌన్సిలర్ అయిన రమేష్‌ను ఆరు నెలల కిందటే ప్రకటించడంతో ఫిబ్రవరి 3న ఎన్నిక ఏకగ్రీవం కానుంది. టిడిపికి చెందిన ఆరు మంది మున్సిపల్ కౌన్సిలర్లు, ఒక బీజేపీ కౌన్సిలర్, ఎంఐఎం కు చేసిన ఒక కౌన్సిలర్, వైసీపీ నుంచి టిడిపిలోకి జంప్ చేసిన 16 మంది కౌన్సిలర్లు తో టిడిపికి పూర్తి బలం ఉంది.

హిందూపురం మున్సిపల్ కార్యాలయం

సీఎం చంద్రబాబు ను కలిసి మడకశిర అభివృద్ధి గురించి చర్చించిన ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ,

మడకశిర టౌన్ జనవరి 27 ప్రభాతవార్త,

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మడకశిర శాసన సభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, విజయవాడ రాష్ట్ర సచివాలయంలో సోమవారం సాయత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుండుమల తిప్పేస్వామితో కలిసి ముఖ్యమంత్రిని కలిసిన ఎం.ఎస్.రాజు నియోజకవర్గ సమస్యలను వివరించారు. నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు. మడకశిర నియోజకవర్గంలో జరగాల్సిన పలు అభివృద్ధి పనుల కార్యక్రమల వివరాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

సీఎం చంద్రబాబు ను మర్యాద పూర్వ కంగా కలిసిన ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి..!

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక

ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కొత్త చెరువు, జనవరి 27 ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. సోమవారం ఆమె మీడియా తో మాట్లాడుతూ, కొత్తచెరువు బీసీ కాలనీలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. ప్రజా సమస్యల వేదికకు తాను హాజరు అవుతానని చెప్పారు. అదే విధంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. మంగళవారం ఉదయం 10:30 గంటలకు కొత్త చెరువు బీసీ కాలనీలో జరిగే పరిష్కార వేదిక సమావేశానికి మండల ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు,సచివాలయం ఉద్యోగులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఈ సమస్యల వేదికను మండలంలోని ప్రజల తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

పల్లె సింధూర రెడ్డి

అభయ ఫౌండేషన్ వార్షికోత్సవానికి రావడం నా అదృష్టం.. ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 27 ప్రభాతవార్త:

అభయ ఫౌండేషన్ ఛైర్మెన్ సుక్కు బాలచంద్ర ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లో జరిగిన అభయ ఫౌండేషన్ 18వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు. తెలుగు రాష్ట్రాల్లో పేరు ప్రాఖ్యా తలు గాంచిన అభయ ఫౌండే షన్ 18వ వార్షికోత్సవానికి తెలంగాణా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, చిన్న జీయర్ స్వామితో కలిసి పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొ న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా కళ్యాణదుర్గం ప్రాంతంలో మేము అడిగిన వెంటనే మా ప్రాంత యువత కోసం అభయ ఫౌండేషన్ వారు శిక్షణ ఇచ్చి వారికి బంగారుఉ భవిష్యత్ కల్పించారని, అభయ ఫౌండేషన్ వారఉ మరింత మందది యువతకు భరోసా కల్పించేందుకు ముందుకు వసానతరని, అందుకు మా ప్రాంతం తరుపున వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.

వార్షికోత్సవంలో గవర్నర్‌కు పుష్ప గుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని

డయాలసిస్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లాకలెక్టర్ చేతన్ ...!

ధర్మవరం, జనవరి 27, ప్రభాతవార్త

రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ చొ॰వ వల్ల రూ.1.50 కోట్లతో నిర్మించిన డయాలసిస్ కేంద్రా న్ని సోమవారం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తనిఖీచే శారు. డయాలసిస్ కేంద్రంలో డయాల సిస్ పేషెంట్లకు అందుతున్న సేవ లు, మందులు గురించి మెడి కల్ సూపరింటెండెంట్ మాధవిని వివరాలు అడిగితెలుసుకున్నారు. ఇప్పటిదాకా 21మంది రోగులు డయాల సిస్ కోసం నమోదు చేసుకున్నారని, వారిలో ప్రస్తుతం 16 మందికి డయాలసిస్ రెండు విడతలుగా జరుగుతుం దని ఆమె కలెక్టర్ కు వివరించారు. అనంతరం అక్కడ రోగులతో కలెక్టర్ ఆసుపత్రిసేవల గురించి అడిగితెలు సుకున్నారు.డయాలసిస్ కేంద్రం ఏర్పా టుచేయకముందు ప్రవేటుఆస్పత్రికి వెళ్లితే రూ.3వేల దాకా ఖర్చు అయ్యేదని రోగులు కలెక్టర్ చేతన్‌కు వివరించారు.ఈ కార్యక్రమంలో డయాల సిస్ మెడికల్ ఆఫీసర్ అబిలాష్, డయాలసిస్ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

మడకశిరలో సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయండి..!

రెవెన్యూశాఖ మంత్రికి ఎం.ఎస్.రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వినతి

మడకశిర టౌన్ జనవరి 27 ప్రభాతవార్త

మడకశిరలో సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్‌ను మడకశిర శాసన సభ్యులు, టీటీడీ పాలక మండలి సభ్యులు ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు కోరారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రిని హిందూపురం ఎంపీ బీకే పార్థ సారథి, టీడీపీ రాష్ట్ర ఉపా ధ్యక్షులు తిప్పేస్వామితో కలిసి సోమవారం కలిసి మంత్రికి వినతిపత్రం అందించారు. మడకశిరలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేస్తే ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని, త్వరితగతిన ఈ మేరకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి ఉన్న తాధికారుల ద్వారా నివేదికలు తెప్పించుకొని వీలైనంత త్వరగా సబ్ కలెక్టర్ కార్యాలయం మడకశిరలో ఏర్పాటు చేసేటట్లు ప్రయత్నిస్తానని తెలిపారు.

మంత్రి అనగాని సత్యకుమార్ కు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

ఉత్తమ ఎంపిడిఓగా నిర్మలాకుమారి

అవార్డు అందుకుంటున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి

శింగనమల, జనవరి 27 ప్రభాతవార్త

ఎంపిడిఓకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపిడిఓ కార్యాలయ ఉద్యోగులు

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవలు అందించిన ందుకుగాను శింగనమల ఎంపిడిఓగా విధులు నిర్వహి స్తున్న నిర్మలాకుమారి ఉత్తమ ఎంపిడిఓగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ జిల్లా పరిషత్ సీఈఓ రామచం ద్రారెడ్డి చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శింగనమల ఎంపిపి యోగేశ్వరి గ్రామ సర్పంచు నాగమునెమ్మ, ఎంపిడిఓ కార్యాలయం అధికారులు, ఎంపిడిఓ నిర్మలాకుమారికి శుభాకాంక్షలు తెలిపారు.

నారా లోకేష్ యువగళం పాదయాత్రతో టిడిపికి పూర్వ వైభవం

- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యలు - యువగళంకి రెండేళ్లు పూర్తైన సందర్భంగా సంబరాలు - రెడ్‌బుక్‌లో పేరున్న వారిని వదిలేది లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వంలో జగన్‌రెడ్డి అరాచకాలకు వ్యతిరేకంగా ప్రారంభించిన యువగళం పాదయాత్ర, రాష్ట్ర రాజకీయాల్ని మార్చే సిందని అనంతపురం అర్బన్ ఎ మ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నా రు. యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున సంబరాలు జరిగాయి. జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యా దవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిలతో కలిసి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటితోపాటు భారీ స్థాయిలో టిడిపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసా ద్ మాట్లాడుతూ.. నారాలోకేష్ యువగళం పాదయాత్ర వల్ల టిడిపి పూర్వ వైభవం వచ్చిం దన్నారు. అరాచక పాలనను అంతమొందించేందుకు నారా లోకేష్ యువగ ళం ద్వారా ముందుకొచ్చారన్నారు. ఆ రోజు పాద॰యాత్రకు అనేక ఇబ్బం దులు కలిగించారని గుర్తు చేశారు. కనీసం మాట్లా డేందుకు స్టేజ్‌లు కూడా ఏర్పాటు చేయనివ్వలేదని ఎక్కడికి అక్కడ పోలీసుల ద్వారా అడ్డంకులు సృష్టించారని దగ్గుపాటి విమర్శలు చేశారు. అప్పట్లో వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి క్లీన్ స్వీప్ చేయడంతో అప్పటి వరకు నిరుత్సా హంలో ఉన్న టిడిపి క్యాడర్‌కు ధైర్యం వచ్చిందన్నారు. అప్పటి నుంచి రెట్టింపు ఉత్సాహంతో టిడిపి క్యా డర్ మొత్తం పని చేస్తోందన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా టిడిపి అధికారం లోకి వచ్చిందన్నారు. కూట మికి 164 సీట్లు వచ్చాయంటే అది నారాలోకేస్ వలన అని ఎమ్మెల్యే వ్యా ఖ్యానించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు బుగ్గ య్యచౌదరి, తలారి ఆది నారాయణ, రాయల్ మురళీ, మాజీ మేయర్ స్వరూప, ప్రభుత్వాసు పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోణంకి గంగారామ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, నగర టిడిపి అధ్యక్షులు ముక్తియార్, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతల లక్ష్మి నరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూరిహరి, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజశ్విని, మహిళ నాయ కురాలు వడ్డే భవాని, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, జెఎమ్‌బాషా, తెలుగు రాష్ట్ర నాయకులు చీరాల నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, నెట్టెం బాలకృష్ణ, శ్రీధర్‌రాయల్, గోపాల్‌గౌడ్, కృష్ణమోహన్‌నాయుడు, వడ్డే వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, ఓబు లేసు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

మాట్లాడుతున్న టిడిపి నేతలు

మున్సిపల్ చైర్మన్‌గా డిఇ రమేష్ - ఫిబ్రవరి 3న ఏకగ్రీవ ఎన్నిక

హిందూపురం జనవరి 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీలో సమర్థత, విధేయతకు మారుపేరు అయిన డిఇ రమేష్ కుమార్ కు ఆ పార్టీ అధిష్టానం మున్సిపల్ చైర్మన్‌గా పట్టం కట్టాలని నిర్ణయించగా అది అమలు కానుంది. అజాత శత్రువుగా, చురుకైన నేతగా మూడు దశాబ్దాలుగా గుర్తింపు పొందిన రమేష్ రాజకీయ జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. ఈ అంశాన్ని అయినా అనర్గళంగా మాట్లాడే సత్తా ఉన్న సరస్వతీ పుత్రుడు రమేష్ 1972 మే 24న జన్మించారు. స్థానిక ఎస్ డి జి ఎస్ కళాశాలలో బి.కాం పూర్తి చేసి (ఎం.కాం) మధ్యలో ఆపేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో 1996లో నందమూరి హరికృష్ణ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. టిడిపి విద్యార్థి సం ఘం పట్టణ అధ్యక్షులుగా, తెలుగు యువత విభాగంలో సేవలు అందించారు. తెలు గుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా, రాష్ట్ర పరిశీలకు లుగా ఇలా చాలా పార్టీ పదవుల్లో పనిచేశారు. 200712 మధ్య తొలిసారి మున్సిపల్ కౌన్సిలర్ గా పని చేశారు, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థితో సమాన ఓట్లు రావడంతో లాటరీలో అదృష్టం దక్కలేదు. ప్రస్తుతం 6 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గా, మున్సిపల్ విపక్ష నేతగా కొనసాగుతున్నారు. వైసీపీ పాలనలో టిడిపి పట్టణ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టి ప్రజా వ్యతిరేక విధానాలపై అప్పటి ప్రభుత్వానికి వ్యతి॰కంగా పోరాటాలు చేశారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు కోట్లాది రూపాయలు సంపాదించిన కొందరు నాయకులు వైసిపి ప్రభుత్వం రాగానే భయంతో సైలెంట్ అయ్యారు. ఆ టైంలో ఎమ్మెల్యే బాలకృష్ణ వచ్చినప్పుడు ఫ్లెక్సీలు వేసేవారు కూడా కరువయ్యారు. అలాంటి సందర్భంలో అంకిత భావంతో టిడిపి కార్యక్రమాలను చేపట్టి విమర్శకుల చేత కూడా శభాష్ అనిపిం చ . వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని బాలయ్య చైర్మన్ పదవికి రమేష్‌ను ఎంపిక చేయడం హర్షణీయమని కార్యకర్తలు పేర్కొంటున్నారు. మున్సిపల్ చైర్మన్‌గా రమేష్‌ను కాకుండా చేయా లని టిడిపిలో కొన్ని దుష్ట శక్తులు దశాబ్ద కాలంగా చేసిన ప్రయత్నాలకు చెక్ పడింది.

డి ఇ రమేష్ ఫలించిన నిరీక్షణ..

ఏపిలో రాజకీయ యవనికపై చెరగని ముద్ర యువగళం..

- చారిత్రాత్మక యువగళం పాదయాత్ర మొదలైన నేటికి రెండేళ్లు - రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన మా యువనేత లోకేష్.. - 97 అసెంబ్లీ నియోజకవర్గాలలో 3132 కిలోమీటర్లు పాదయాత్ర - తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి

కూడేరు, జనవరి 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి శాఖ, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ యువగళం పేరిట రాష్ట్ర మంత్రి పాదయాత్ర చేపట్టడం జరిగిందని, నేటికీ అనగా 2025 సంవత్సరం జనవరి 27 నాటికి యువగళం పేరిట చేసి రెండు సంవత్సరాలు శుభ సందర్భంగా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలంలో యువగళం పాదయాత్రలో ఉరవకొండ నియోజకవర్గం ఆనాటి ఎమ్మెల్యే ఈనాటి రాష్ట్ర వాణిజ్య పన్నుల, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో కూడేరు మండలంలోని, లేప్రోసి సెంటర్, గోటుకూరు, బ్రాహ్మణపల్లి, క మ్మూరు, అరవకూరు, గ్రామాల మీదుగా జాతీయ రమదారి వెంట యువగళం పాదయాత్ర చేపట్టడం జరిగిందని, యువగళం పాదయాత్రలో ఉరవకొండ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు వేల సంఖ్యలో యువగళం బహిరంగ సభకు తరలి రావడం పయ్యావుల కేశవ్ అఖండ మెజార్టీతో గెలవడం, రాష్ట్రంలో క్యాబినెట్ మంత్రిగా ఉరవకొండ పులిబిడ్డ కేశశ్కి దక్కడం, మా యువనేత నారాలోకేష్ చేసిన పాదయాత్రని మరువలేమని ఆయన కొనియాడారు. అంతేకాకుండా కూడేరు మండలం హెడ్‌క్వార్టర్స్‌లో ఆ రాత్రి ఉండి నిద్రపోవడం ఉదయం శ్రీజోడి లింగాల సంగమేశ్వర స్వామిల వారిని ప్రత్యేక పూజల్లో పాల్గొని దర్శించుకోవడం అరవకూరు, కమ్మూరు, గార్లదిన్నె మండలం కోటంక గ్రామం మీదుగా గార్లదిన్నె మ ండలంలోకి యువగళం పాదయాత్ర ప్రవేశించడం, ఆ పాదయాత్రలో తెలుగుదేశశం పార్టీ నాయకులు వేల సంఖ్యలో నారాలోకేష్ వెంట పాదయాత్ర చేయడం జరిగిందని ఆయన గతాన్ని విలేకరులతో గుర్తు చేశారు.

నేటికి వై.వి.మల్లారెడ్డికి 50 ఏళ్లు

(మొదటి పేజీ తరువాయి) పనికి ఆహార పథకాన్ని అమలు చేయాలని అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డిటి, రెడ్స్, జన జాగృతి లాంటి 15నుంచి 20 స్వచ్ఛంద సంస్థలకు పనికి ఆహార పథకంలో భాగస్వాములు చేశారు. కుంటలు తవ్వడం, గట్లేయడం, చెట్లు నాటడం లాంటి పనులను కూలీలు చేపడితే ఆ పనులకు తగ్గట్టు బియ్యం ఇచ్చేవారు. సంబంధిత అధికారులు పర్యవేక్షించేవారు. ఆ సమయంలో వార్త దినపత్రిక లో స్వచ్ఛంద స్వాహా అనే ప్రధాన శీర్షికతో ప్రత్యేక కథనాలు వచ్చాయి. అప్పట్లో ఆ కథనాలు సంచలనం సృష్టించాయి. వ కొన్ని ఎన్జీవోలు పనికి ఆహార పథకాన్ని సరిగా అమలు చేయకుండా బియ్యాన్ని నొక్కేశాయి అని బలంగా ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్న ఆర్డిటి సంస్థ కూడా పనికి ఆహార పథకం కింద పనులు చేస్తున్నందున ఈ వార్తా కథనాలతో ఆర్డిటికీ చెడ్డ పేరు వస్తుందేమోనని అప్పట్లో ఆర్డిటి ఎకాలజీ డైరెక్టర్ వై వి మల్లారెడ్డి స్పందిస్తూ తమ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని ఆధారాలతో పాత్రికేయులకు వివరించారు. పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి 35 పేజీల బుక్లెట్ ని తయారుచేసి విలేకరులకు అందజేసినట్టు గుర్తు. సంబంధిత బుక్లెట్లో ఏఏ గ్రామాల్లో పనికి హార పథకం అమలు చేసింది గ్రామాల పేర్లు , రైతుల పేర్లు, పనులు వివరాలను పొందుపరిచారు. ఈ లిస్టులోను విచారించండి మా సంస్థ తరఫున జరిగిన పనుల్లో తప్పులుంటే చూపించండి అంటూ వైవి మల్లారెడ్డి పాత్రికేయులకు వివరించడంతోపాటు మీతో పాటు ఫీల్డ్ స్టడీస్ కూడా తాము రమ్మంటే వస్తామంటూ సూచన చేశారు.. ఆ తర్వాత కొన్ని ఫీల్డ్ స్టడీస్ జిల్లా పాత్రికేయులు చేయగా ఆర్ డి టి కాకుండా కొన్ని ఎన్జీవోస్ చేసిన పనుల్లో పనికి ఆహార పథకం కింద అవినీతి జరిగినట్లు తేలింది.. అప్పటినుంచి ప్రముఖ స్వచ్ఛంద సంస్థ అయిన ఆర్ డి టి ఏకాలజి డైరెక్టర్ వ.ై.మల్లారెడ్డి పలు సందర్భాల్లో జిల్లా పాత్రికేయ బృందాన్ని ఫీల్డ్ స్టడీస్ తీసుకెళ్లి ప్రభుత్వ భాగస్వామ్యంతో వారు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చూపించేవారు. వాటర్ సెడ్స్, చెక్ డ్యాంల నిర్మాణం, డ్రైలాండ్ హార్టికల్చర్, మొక్కల నాటడం, గట్లు వేయడం తదితర అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా చూసేందుకు అవకాశం ఏర్పడేది. ఆ క్రమంలో డివిజన్ స్థాయి పాత్రికేయులను వివిధ పథకాల అమర తీరును చూపించేందుకు అధికారులు కూడా తీసుకెళ్లేవారు. ఈ కార్యక్రమాల వల్ల కిందిస్థాయిలో అధికారులలో భయమేర్పడి అభివృద్ధి పనులు పారదర్శక